VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

6 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం. 193

విశాలాంధ్ర

సంపుటి 8 | విజయవాడ • 28 అక్టోబరు 1959 • బుధవారం | సంచిక 199

ప్రజాస్వామ్య వికేంద్రీకరణపై శిక్షణా తరగతులు

ఆంధ్ర ప్రభుత్వ పథకం

హైదరాబాద్, అక్టోబరు 27

ప్రజాస్వామ్య వికేంద్రీకరణపై పంచాయితీ సమితి సభ్యులకు, శాసనసభ్యులకు, పార్లమెంటు సభ్యులకు ఆంధ్రప్రభుత్వం శిక్షణా తరగతులు ప్రారంభించనున్నది. ఈతరగతులు డిసెంబరు నెలలో జరుగుతాయి.

పత్యేక నాగభాష్ట్రం నినాదం

కేంద్రంతో చర్చలకు నాగప్రాంత కమిషనర్ పయనం

కలకత్తా, అక్టోబరు 27

నాగజాతికి ప్రత్యేకరాష్ట్రం కావాలని ఇటీవల నాగజాతి సదస్సుచేసిన తీర్మానం విషయమై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు నాగప్రాంతాల కమిషనర్ లూథ్రా ఢిల్లీకి బయలుదేరివెళ్ళారు.

భారతీయ సైనికులను విడుదల చేయడానికి చైనా సంసిద్ధత

లడక్ ఘటనలపై చైనాప్రభుత్వ విదేశాంగ శాఖ అధికార ప్రకటన

సరిహద్దు సమస్య శాంతియుత పరిష్కారమే తమ లక్ష్యమని పునరుద్ఘాటన

పెకింగు, అక్టోబరు 26

ప్రస్తుతం తమ అధీనంలో ఉన్న పదిమంది భారతీయ సైనికులను విడుదలచేయడానికీ, మృతుల శరీరాలను భారత ప్రభుత్వానికి స్వాధీనం చేయడానికీ తాము సిద్ధంగా ఉన్నామని చైనా విదేశాంగశాఖ లడక్ ఘటనపై ఒక అధికార ప్రకటన చేసింది. చైనా - భారత సరిహద్దు సమస్య శాంతియుతంగా పరిష్కారం కాగలదన్న ఆశాభావాన్ని ఈ ప్రకటనలో చైనా పునరుద్ఘాటించింది.

గత వారంలో చైనా - భారత సరిహద్దున జరిగిన సంఘర్షణపై భారత దేశం యిచ్చిన అధికార వివరణ "వాస్తవ విషయాలకు భిన్నంగానూ, సత్యానికి విరుద్ధంగానూ" వున్నదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

టిబెట్టుకు వాయవ్య దిశలో చైనా భూభాగాన్ని భారతీయ సరిహద్దు కాలా దళాలే అతిక్రమించాయనీ, చైనావారి సరిహద్దు దళాలమీద కాల్పులు జరిపాయనీ చైనా విదేశాంగశాఖ పునరుద్ఘాటించింది.

భారతభూభాగంలో 40 మైళ్ళలోపల చైనా సైనికులే చొచ్చి, 17 మంది భారతీయ కార్మికులను విధంగా భారత దళాలపై దాడి జరపారని భారత ప్రభుత్వం చేసిన ప్రకటనను చైనా విదేశాంగశాఖ ప్రకటన నిరాకరించింది.

ఆకస్మాత్తుగా యీ 17 మందిలో 7 మంది ఐదీలుగా చైనా సైనికుల అధీనంలో వున్నారని, వీరితోబాటే మరొకవారం క్రిందట నిప్పు ధారలోకి తీసుకున్న మరో మగ్గురుకూడా వున్నారనీ చైనా అన్నది. వీరిలో 9 మంది భారతసైనికులు నిహతులైనారనీ, వారి భౌతికకాయాలు తమ అధీనంలోనే వున్నాయనీ ఇదివరకే భారత ప్రభుత్వానికి చైనా ప్రభుత్వం పత్రికా విడుదలద్వారా తెలియజేయడం జరిగిందనీ, వీరినిబట్టి మరణించిన వ్యక్తి విషయం ఏమయిందో తెలియడం లేదు.

చైనాదేశంలోని టిబెట్టు ప్రాంతానికి చెందిన వాయవ్య దిక్కున అక్టోబరు 20, 21 తేదీలలో చైనా భూభాగాలను భారత సాయుధ దళాలు ఉల్లంఘించాయనీ, ఆ విధంగా దాడిచేసి విద్యాపుచర్యలకు పూనుకొన్నాయనీ చైనా విదేశాంగశాఖ ప్రకటనలో పేర్కొన్నారు.

"అక్టోబరు 23 న తేదీన భారత ప్రభుత్వ విదేశాంగశాఖ పత్రికలకు ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలోని విషయాలు వాస్తవ విషయాలకు భిన్నంగానూ, సత్యానికి విరుద్ధంగానూ వున్నాయి.

ఈ వాస్తవ విషయాలకు నిర్దిష్టంగా అర్థం చేసుకొనే బుద్ధి వీలుగా యీ సంఘటన కు దారి తీసిన యథార్థాన్ని తెలియజేస్తాను. అనవసరమని చైనా విదేశాంగశాఖ అభిప్రాయపడుతోంది" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అక్టోబరు 20 తేదీన ఒక పాత్రికేయుడు చైనా భూభాగంలో కనుమకు దక్షిణాన భారత సైనికులు చైనా భూభాగంలోకి చొచ్చుకు వచ్చారనీ, తిరిగి వెళ్ళిపొమ్మని చేసిన హెచ్చరికను వారు పాటించకపోవడం వారిని నిరాయుధులను చేసి, నిర్బంధించడం జరిగిందనీ యీ ప్రకటనలో వివరించారు.

ఆ మరుసటిరోజే 10 మందికి చైనా భారత సైనికులు "వివాదాస్పద ప్రాంతంలో మరో నాలుగు చైనా భూభాగంలోకి జొరబడ్డారు" అక్కడ గస్తీ తిరుగుతున్న చైనా సరిహద్దు దళం పై విధ్వంసకాండ జరిపి, చుట్టుముట్టి

(మిగతా 2వ పేజీలో)

డాంగే ప్రసంగంపై అజయ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, అక్టోబరు 27

భారత-చైనా సరిహద్దు సమస్యపై శ్రీ డాంగే వెలిబుచ్చిన అభిప్రాయాలు పార్టీ వైఖరిని ప్రతిబింబించటంలేదని భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ నేడు ప్రకటించారు. ఆయన ఇలా అన్నారు:

"ఇటీవల తీర్మానంలో మా పార్టీ వైఖరిని స్పష్టంచేశాము. ఉభయ దేశాలు తమ దేశ సరిహద్దులను ఇరువైపులా అనుమతించాలని పట్టుపట్టరాదు. దస్తావేజు ఇదొక్క మరుగు కాదు. ఇదే మా పార్టీ వైఖరి.

"లడక్ ఘటన చాలా దురదృష్టకరమైనది. అందులో సందేహంలేదు. కాని చైనా ప్రభుత్వం సరిహద్దు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి సిద్ధంగా ఉన్నదనే విషయంలో మాత్రం ఎట్టి సందేహమూ లేదు. ఉభయ ప్రభుత్వాల లేఖలను గ్రహించుకోవటం మానివేసి ముఖాముఖి సంప్రతింపులు జరపాలి.

వ్యక్తులు ఇచ్చే జ్ఞాపకాలపట్టికగాని, సంయుక్త మహాపౌర సమితి తీర్మానాన్నుగురించి గాని ఈ కలుగు స్యపై మా పార్టీ తన వైఖరిని స్పష్టంచుకోలేదని శ్రీ ఘోష్ అన్నారు.

ఉత్తర ప్రదేశ్‌లోని నాల్గు కార్పొరేషన్లలో ప్రతిపక్షాలకు 58 స్థానాలు: కాంగ్రెస్‌కు 30

లక్నో, అక్టోబరు 26

ఉత్తరప్రదేశ్‌లోని పెద్దపట్టణాలైన లక్నో, ఆగ్రా, వారణాసి, అల్లాహాబాద్ కార్పొరేషన్లకు నిన్న జరిగిన ఎన్నికల్లో, ఇంతకూ మా తెలిసిన ఫలితాల్ని బట్టి, మొత్తం 88 స్థానాలలో కాంగ్రెసుకు 30; జనసంఘానికి 17, ప్రజా సోషలిస్టు పార్టీకి 6; కమ్యూనిస్టు పార్టీకి 1; స్వతంత్రులకు 34 స్థానాలు లభించాయి.

ఉపఎన్నికలలో కాంగ్రెస్ ఓటమి

అమరావతి, అక్టోబరు 26

అమరావతి నియోజకవర్గంనుండి బొంబాయి శాసనసభకు జరిగిన ఉపఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థి కు మారి మాలీ జోషీ, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎన్. ఎస్. దేశముఖ్‌పై దాదాపు 7 వేల ఓట్ల తేడాతో గెలిచారు.

ఈ ఎన్నికలలో మొత్తం నలుగురు అభ్యర్థులు పోటీ చేశారు. ఒక స్వతంత్ర అండు డిపాజిట్ కోల్పోయారు.

చైనా - భారత సరిహద్దు సమస్య

బ్రిటిష్ ప్రభుత్వ ఆసక్తి

లండన్, అక్టోబరు 26

చైనా - భారత దేశాల మధ్య కలత్తిన సరిహద్దు పరిస్థితిని గురించి బ్రిటన్ "అత్యంతాసక్తితో, చాలా దీక్షగా అనుసరిస్తోంది" అని బ్రిటిష్ ప్రభుత్వ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. అంతకుమించి వేరే వ్యాఖ్యానం చేయడానికి నిరాకరించారు. "మన్ని కారణాలవల్ల దేశాలతో మేము సంబంధం పెట్టుకుంటూనే వున్నాం; అలాగే మా విషయమై భారతదేశంతో కూడ మేము సంబంధం పెట్టుకుంటున్నాం" అన్నారు.

"ప్రెస్ కౌన్సిల్"

ఏర్పరచనిడాకి కేంద్ర ప్రభుత్వం పూనుకోవాలని పాత్రికేయుల కార్యవర్గం విజ్ఞప్తి

పూణా, అక్టోబరు 26

దేశంలో "ప్రెస్‌కౌన్సిల్" నొకదాన్ని ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం త్వరగా పూనుకోవాలని యిక్కడ మూడు రోజులుగా సమావేశమవుతున్న భారత పాత్రికేయుల సమాఖ్య ఫెడరల్ కార్యవర్గం ఒక తీర్మానంలో కోరింది.

దేశంలోని పత్రికా పరిస్థితి గురించి చర్చించి ఇటీవల ప్రభుత్వం వెలువరించిన అభిప్రాయాలను కార్యవర్గం తీవ్రంగా విమర్శించింది. పత్రికావిక్రయదారులపై పెరుగుతున్న ఒత్తిడి కారణాన్ని గురించి ఆందోళన వెలిబుచ్చింది. చిన్న తరహా పత్రికల మనుగడకు రక్షణ కల్పించాలని కోరింది.

ప్రెస్ కమిషన్ సిఫారసుల ననుసరించి దేశంలో "ప్రెస్ కౌన్సిల్" నొకదాన్ని ప్రభుత్వం త్వరలో ఏర్పాటుచేయాలని కార్యవర్గం ప్రధాని నెహ్రూను కోరింది.

పాకిస్తాన్‌లో ప్రాథమిక ప్రజాతంత్ర పాలన

అధ్యక్షుని ఉత్తర్వు

కరాచీ, అక్టోబరు 26

పాకిస్తాన్ అంతటా అమలులోనివచ్చే విధంగా "ప్రాథమిక ప్రజాతంత్రాల ఆదేశాన్ని" పాకిస్తాన్ అధ్యక్షుడు నేడు జారీచేశారు. దీని ప్రకారం దేశమంతటా కొంతవరకు ఎన్నికలతోను, కొంతవరకు నియామకాలతోను నిండిన ఐదు దొంతరల సమితులు ఏర్పడతాయి.

దీనిద్వారా పాకిస్తాన్ పరిపాలనలో కొంత ప్రజాతంత్ర పద్ధతి ప్రవేశపెట్టబడుతున్నదని పరిశీలకులంటున్నారు.

ఈ ఆదేశానుసారం ప్రజలకు కలుగుతాయనుకుంటున్న ప్రాథమిక ప్రజాతంత్రాలు ఇవి:

1 గ్రామీణ ప్రాంతాల్లో ఒక యూనియన్ కౌన్సిల్; పట్టణానికి ఒక పట్టణ కమిటీ; పట్టణ ప్రాంతాల సమీపాలకు ఒక యూనియన్ కమిటీ

2 తాలూకాకు ఒక తాలూకా కౌన్సిల్

3 ఒక జిల్లా కౌన్సిలు

4 ఒక డివిజనల్ కౌన్సిల్

5. కడకు రాష్ట్రీయ ప్రతినిధి సభ లేదా కౌన్సిల్ - ఒకటి తూర్పు పాకిస్తాన్‌కు; రెండోది పశ్చిమ పాకిస్తాన్‌కు వుంటాయి.

"పాకిస్తాన్‌లోని ప్రత్యేక పరిస్థితులను అధ్యయనం చేసి పరిష్కరించటానికి ఈ విధమైన పథకాన్ని రూపొందించాము, పాకిస్తాన్‌లో ఏ దాదాపు క్రితం మిలిటరీపాలన అంతమైనపుడు పౌర ప్రజలకిచ్చిన హామీగా ఈ రూపంగా పాటించబడుతున్న పని అధికారు లంటున్నారు.

ఈ దొంతరలో అన్నింటికంటె క్రింద నున్న పెట్టుగా వుండే యూనియన్ కౌన్సిల్లలో ప్రభుత్వం నియమించే ప్రతి ఒక్క సభ్యునికీ ఇద్దరు ఎన్నికైన సభ్యులుంటారు.

ఈ కౌన్సిళ్ళలో అధికారు లెవరూ వుండరు.

కాని ఆకస్మాత్తుగా పైమెట్టులో మాత్రం అధికార ప్రతినిధులుంటారు ఆయా ప్రాంతాల యూనియన్ల అధ్యక్షులందరూ సభ్యులుగా యీ కౌన్సిల్లు ఏర్పడతాయి; పదానికిమించకుండా అధికార ప్రతినిధులు, నియమించబడినవారు ఇందులో సభ్యులుగా వుంటారు.

జిల్లా, డివిజనల్, రాష్ట్రీయ కౌన్సిల్లు యీ పద్ధతిగానే వుంటాయి గాని వీటిల్లో అధికార, నియమిత సభ్యులకన్నా ఎక్కువగా ప్రజాప్రతినిధులే వుంటారు.

తమతమ ప్రాంతాలలో దాదాపు సర్వ పరిపాలనాధికారాలను యీ కౌన్సిల్లు కలిగివుంటాయి: ప్రత్యేకించి అభివృద్ధి కార్యక్రమాలపై కేంద్రీకరిస్తాయి.

కేరళ భూసంస్కరణల బిల్లు

కేంద్ర మంత్రి వివరణ

పాట్నా, అక్టోబరు 26

కేరళ మాజీ కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేరళ భూసంస్కరణ బిల్లుకు వ్యతిరేకంగా వచ్చిన అనేక అభ్యంతరాలను గూర్చి కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని కేంద్ర హోం శాఖామంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి పత్రికలవారితో చెప్పారు.

ఈ బిల్లు యింకా హోంశాఖకు చేరుందని ఆయన తెలిపారు. బిల్లుకు సంబంధించిన వివిధ విషయాలపై ఒక నిర్ణయానికి వచ్చిన తరువాత బిల్లును రాష్ట్రపతి ఆమోదానికి పంపుతామన్నారు.

అసలు బిల్లుకే పూర్తిగా మార్పులని కొంతమంది, కొన్ని మార్పులుచేస్తే సరిపోతుందని మరికొందరు అభ్యంతరాలు తెల్పారని శ్రీ శాస్త్రి అన్నారు.



అంతరిక్షయానానికి సోవియటు శాస్త్రజ్ఞులచే సిద్ధంచేయబడిన కుక్కలు

జాతీయ సమైక్యసమితి మరుగు నీటి పథకాలకింద నెలకొల్పు నున్న "ఎత్తిపోతల" కేంద్రమంత్రి శ్రీ థామస్ ప్రారంభోత్సవం చేస్తారు.

గన్నవరం బ్లాక్‌లో కమ్యూనిస్టుల విజయం

గన్నవరం, అక్టోబరు 27

గన్నవరంబ్లాక్ సమితి సభ్యులకు కో-ఆప్ట్ చేయబడేందుకు నేడు జరిగిన ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలను తిలకించటంకోసం అనేక గ్రామాల నుంచి విపరీతంగా జనసందోహం వచ్చారు. మొత్తం 34 మంది సభ్యులలో 33 మంది అభ్యర్థులూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

శ్రీ గోగినేని సూర్యనారాయణ అనే రైస్ మిల్లు యజమానికి, కాంగ్రెసు టికెట్టు యిచ్చి ఆయనకు డబ్బుతో ఓట్లుకొని, కమ్యూనిస్టు అభ్యర్థుణ్ణి ఓడించాలని కాంగ్రెసు వర్గం వారు భగీరథప్రయత్నాలు చేశారు. అయినా ప్రయోజనం లేకపోయింది. కాంగ్రెస్ సమితి అధ్యక్షస్థానానికి కమ్యూనిస్టు పార్టీ తరపున పోటీచేసిన సి. ఎల్. రాయుడుగారు పోటీ చేస్తారు.

అధ్యక్షుని కూడా ఎన్నుకోవలసి వుంటే ఎన్నికయ్యారు.

శ్రీ గోగినేని సూర్యనారాయణ అనే రైస్ మిల్లు యజమానికి, కాంగ్రెసు టికెట్టు యిచ్చి, ఆయనకు డబ్బుతో ఓట్లుకొని, కమ్యూనిస్టు అభ్యర్థుణ్ణి ఓడించాలని కాంగ్రెసు వర్గం వారు భగీరథప్రయత్నాలు చేశారు. అయినా ప్రయోజనం లేకపోయింది. కాంగ్రెస్ సమితి అధ్యక్షస్థానానికి కమ్యూనిస్టు పార్టీ తరపున పోటీచేసిన సి. ఎల్. రాయుడుగారు పోటీ చేస్తారు.

బి. ఎ. బికాం పరీక్ష ఫలితాలు 3, పేజీలో

కాంగ్రెసునుంచి శ్రీ యతిరాజారావు రాజీనామా

బళ్ళారి, అక్టోబరు 26

బళ్ళారి జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ యతిరాజారావు కాంగ్రెసు పార్టీకి రాజీనామా యిచ్చారు. జనరాంగం తాలూకా కడుందిన బ్లాకు సమితి ఎన్నికల్లో ఈయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

శ్రీ యతిరాజారావుగారిని కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తోంది. (పి. టి. ఐ.)

ఆంధ్ర ప్రదేశ్ మంత్రులకు దిగ్విజయముగా నడుచుచున్నది

2 వ వారం

అలంపూర్ పంచాయతీ సమితిలో కాంగ్రెసు ఓటమి

స్వతంత్రుల ఎన్నిక

[విశాలాంధ్ర విలేఖరి]

హైదరాబాద్, అక్టోబరు 27

అలంపూర్, గద్వాల్ పంచాయతీ సమితి ఎన్నికల ఫలితాలు నేడు ప్రకటించబడ్డాయి. అలంపూర్ సమితికి జరిగిన కో-ఆప్షన్‌లో అంతా స్వతంత్ర అభ్యర్థులే గెలుపొందారు. పోతే గద్వాల్ సమితికి కో-ఆప్ట్ చేయబడ్డ సభ్యులంతా కాంగ్రెస్‌వారు.

అలంపూర్ సమితి సభ్యులపేర్లు: శ్రీ యతులు పున్నమ్మ, ఎ. పరమమ్మ, భీమమ్మ, పానమ్మ, శ్రీయుతులు సూర్యబాబు, బి. చంద్రశేఖరరెడ్డి.

గద్వాల్ సమితి: శ్రీ యతులు బి. కేశవమ్మ, అయ్యమ్మ, దానమ్మ, పీరమ్మ, శ్రీయుతులు బి. జగన్నాథం, కృష్ణమూర్తి, లక్ష్మీకాంతరెడ్డి.

జొన్న పంటకు గాలి ద్వారా వాధి సోకుడు

హైదరాబాద్, అక్టోబరు 26

జొన్న పంటకు గాలి ద్వారా 'ఎర్గాట్' అనే వ్యాధి సోకినదనీ, అందువల్ల ఉత్పత్తి శీర్షలో 1 డిగ్రీ మరి కాయలు కలిగిన జొన్నగింజలు ప్రజలకు పంపిణీ చేయబడ్డాయనీ మహారాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్, పరభణీ జిల్లాలో ఈ వ్యాధి జొన్నపంటకు సోకినట్టు ఈ వ్యాధి సోకిన ఆహారధాన్యాలు విషపూరితాలవుతాయనీ, ఉత్పత్తిశీర్షలో 1 డిగ్రీ మరి దీనికి విరుగుడు ఇదా ఏమీ లేదనీ తెలుస్తోంది.

గవర్నర్ల సమావేశం

ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబరు 27

నేటి ఉదయం యిక్కడ రాష్ట్ర గవర్నర్ల సమావేశం రాష్ట్రపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో దేశంలోని ఆర్థిక, ఆహార పరిస్థితిని గూర్చి చర్చించారు.

సమావేశం రేపుకూడా కొనసాగుతుంది. నేటి సమావేశానికి మైసూర్ గవర్నర్, కాశ్మీర్ సదర్ ఇయాత్, హిమాచల ప్రదేశ్ గవర్నరు గాక మిగతా రాష్ట్రాల గవర్నర్లందరూ వచ్చారు. ప్రధానమంత్రి, ఉపరాష్ట్రపతి, కేంద్ర మంత్రులు, ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు కూడా హాజరైనారు.

నేటి సమావేశంలో ప్రధాని నెహ్రూ స్వాగతోపన్యాసాలను గూర్చి సమీక్షిస్తారు. సైన్యాధిపతి శ్రీ తిమ్మయ్య కూడా ఈ సమావేశంలో భారత సరిహద్దు రక్షణకై తీసుకోబడుతున్న చర్యలను గూర్చి వివరిస్తారట.

సాహిత్య వారం

సారస్వతవారం సందర్భంలో విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, తణుకు, గుంటూరు నెల్లూరు, నంద్యాల పట్టణాలలో ప్రముఖగ్రంథాలయంవారు బ్రాంచీలను యేర్పాటు చేస్తున్నారు. ఈ బ్రాంచీలలో తెలుగు పుస్తకాలపై 25% ఇంగ్లీషు పుస్తకాలపై 33⅓% కమీషన్లు యిస్తారు.

కామ్రేడ్స్,

వ్యవధి చాలా తక్కువగా వుంది. ఆ యా ప్రాంతాల కామ్రేడ్సు యీ బ్రాంచీలను అవకాశంగా తీసుకొని సాహిత్యాన్ని విరివిగా అమ్మేందుకు యేర్పాట్లు చేస్తారని ఆశిస్తున్నాను.

అభినందనాలతో

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యాలయం.

విశ్వావసు నామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ
పంచమి ఉ. 10-16
పుబ్బ సా. 6-13

విశాలాంధ్ర

బుధవారం 28-10-1959

ప్రమాదకరం

భారత ప్రభుత్వం చేబట్టిన తటస్థ విదేశాంగ నీతిని తొలి నుంచీ దుయ్యబడుతూ సమయం కోసం పొంచి కూర్చున్న కొరితమంది పాశ్చాత్య వ్యామోహితులు, ఇటీవల భారత - చైనాల మధ్య పొడసూపిన విభేదాలను పురస్కరించుకొని మొత్తం మన విదేశాంగ నీతిని తిరగదోడాలని చేస్తున్న ప్రయత్నాలను ప్రతి భారతీయుడూ గమనించవలసి వుంటుంది.

పోలిజాన్ని, భూసంస్కరణాలను, సహకార వ్యవసాయాన్ని, ప్రణాళికలను, పబ్లిక్ రంగాన్నీ - అదీ ఇదీ అనలేల, ప్రతి అభ్యుదయ సంస్కరణనూ వ్యతిరేకించే మరానీ, మున్షీ, జయప్రకాశ్ వంటి కరుడుగట్టిన అభివృద్ధి నిరోధక శక్తులు, జనసంఘం, పి. యస్. పి. వగైరాలు, వారికి వంతపాడే పత్రికలూ ఇందులో ముఖ్య పాత్రధారులు.

తటస్థ విదేశాంగ విధానాన్ని విడనాడటం, భారత సైన్యాలను చైనాపై దూకించటం, రక్షణ శాఖామంత్రి కృష్ణమీనన్‌ను తొలగించటం, ఆగమేఘంలో యుద్ధానికి కాలుదువ్వగల వ్యక్తిని నియమించటం, టిబెట్టుకు స్వతంత్ర ప్రతిపత్తి చేకూర్చటం, వీటన్నిటికీ తోడయ్యే విధంగా పాకిస్తానుతో మైత్రి నెరపటం—భారత ప్రభుత్వ తక్షణ కర్తవ్యాలని నిన్న దక్షిణ కెనరా స్వతంత్ర పార్టీ మహాసభను ప్రారంభిస్తూ మసానీ ఉపన్యసించారు.

భారత ప్రభుత్వం అవలంబిస్తున్న తటస్థ విదేశాంగ విధానం తలవంపులుగా వున్నదనీ, దానికి తిలోదకాలిస్తే చాలనీ బిర్లా పత్రిక 'హిందూస్తాన్ టైమ్స్' వ్రాసింది.

గోయంకా పత్రిక 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' నెహ్రూ విదేశాంగ విధానం, నెహ్రూ ప్రవర్తనా ప్రమాదకరంగా వున్నాయని తేగనాడింది.

జనసంఘం పత్రిక 'ఆర్గనైజర్' యింకా రెండాకులు ఎక్కువ చదివింది. రక్షణ శాఖామంత్రి శ్రీకృష్ణమీనన్‌ను 'ఆధునిక జయచంద్రుడు'గా చిత్రించింది. నెహ్రూకు 'వారసత్వంగా వచ్చిన నాయకత్వం తప్పితే ఇంకేమీ తెలియదనీ, 'తీవ్రమయిన ఉపన్యాసాలిచ్చి సుఖంగా జైలుకు పోయి రాకటం, జేజేలు కొట్టించుకోవటం, మెడనిండా దండలు వేయించుకోవటం" — ఇదే నెహ్రూ వృత్తి అనీ, "కామ్రేడ్ కృష్ణమీనన్‌కు కమ్యూనిజమే విశ్వ పరమావధి" అనీ విమర్శించింది. చైనాపై యుద్ధం చేయడానికి నెహ్రూ అసమర్థుడు కాగా, కృష్ణమీనన్ తయిస్తుడని వ్రాసింది.

పాశ్చాత్యదేశాలు టిబెట్ కొమ్ము కాయగా, ప్రాచ్యదేశమైన భారత దేశం, టిబెట్ తరపున రొమ్ముచరచకపోవటం" శ్రీ జయప్రకాశ్‌కు దుఃఖంగా వుంది.

"భారత ప్రభుత్వం తన విదేశాంగ విధానం మార్చుకోవాలి. చైనాపై తీవ్రచర్యలు తలపెట్టాలి" అని పంజాబు స్వతంత్రపార్టీ మహాసభను ప్రారంభిస్తూ శ్రీ మున్షీ హెచ్చరించారు.

'దురాక్రమణదారుముందు చేతగానితనంతో మోకరించటం ప్రమాదకరమని' భారత ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ పి. యస్. పి. కార్యవర్గం తీర్మానించింది. పాకిస్తాన్‌తో మైత్రికు దుర్చుకొని, చైనాపై యుద్ధానికి తలపడాలని కూడా పి. యస్. పి. అభిప్రాయం.

మనదేశంలో ఇట్టి ఘోరణులు తలెత్తుతుండగా, అమెరికన్ జాతీయ భద్రతా సమితి పత్రిక భారత-పాక్ మైత్రిని గురించి వ్రాస్తూ, "ఈ రెండు దేశాలమధ్య మైత్రి ఏర్పరిస్తే కమ్యూనిస్టు చైనాకు ప్రతికక్తిగా 50 కోట్ల బలగంతో దక్షిణ ఆసియా ప్రాంతంలో బలీయమైన కేంద్రం ఏర్పడుతుందనీ, అమెరికా యీఉభయ దేశాలకూ ఇతోధికంగా ఆర్థిక సహాయంచేయాలనీ" వ్రాసింది.

"కేంద్ర కమ్యూనిస్టు మంత్రి వర్గాన్ని బర్తరఫ్ చేయటంతో భారత ప్రభుత్వ విధానాలను మార్చించటానికి మంచి అవకాశం ఏర్పడిందనీ" కూడా ఆ పత్రిక వ్రాసింది.

ఈ అమెరికన్ వ్యూహంలో మన దేశాన్ని ఇరికించటానికే భారతదేశంలోని అభివృద్ధి నిరోధకులు కూడా యత్నిస్తున్నారు.

వీరి ఆలోచనలు ఫలిస్తే భారత ప్రభుత్వం తటస్థ విదేశాంగ నీతిని విడనాడి సామ్రాజ్యవాద శిబిరంలో చేరాలి. చైనాపై యుద్ధం ప్రకటించాలి. యుద్ధ సన్నాహాలకు సంసిద్ధం కావాలి. మన స్వతంత్ర ప్రతిపత్తికీ, జాతీయాభివృద్ధికీ అనేక విధాలా హాని కలిగిస్తున్న సోషలిస్టు శిబిరంతో తెగతెంపులు చేసుకొని, మనలను కలకాలం ఆర్థిక దాస్యంలో బంధించజూస్తున్న సామ్రాజ్యవాద శిబిరంలో చేరాలి.

ఇది యుద్ధ పిపాసులైన సామ్రాజ్యవాదులకూ, పాశ్చాత్య వ్యామోహితులకూ సంతోషకరమైతే కావచ్చు గాని, శాంతిప్రియులైన భారత ప్రజలు మాత్రం అందు కంగీకరించటం కల్ల.

యుద్ధం సర్వనాశనానికే దారితీస్తుందిగాని, సమస్యల పరిష్కారానికి మాత్రం మార్గం కాజాలదు.

ఉద్రేకాలకూ, కావేషాలకూ లోనై చరిత్రనూ, వాస్తవాన్నీ మరచిపోవడం ప్రమాదకరం.

భారత ప్రభుత్వం తన తటస్థ విదేశాంగ విధానానికి భంగం కల్గనీయకుండా, సంప్రతింపుల ద్వారా భారత సరిహద్దునూ - సమగ్ర స్వరూపాన్నీ సంరక్షించటానికి శాయశక్తులా కృషిచేయాలని కోరుతున్నాం.

దురదృష్టకరమైన భారత-చైనా సరిహద్దు సంఘటనలను ఆధారం చేసుకొని, ఇదే అదనుగా, కయ్యానికి కాలుదువ్వుతున్న అభివృద్ధి నిరోధకుల యత్నాలను భారత ప్రజలు వమ్ము చేస్తారని కూడా ఆశిస్తున్నాం.

చైనా ప్రభుత్వ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

20 నిముషాలకాలంలో మూడుసార్లు కాల్పులు జరిపారు.

"ఈ పరిస్థితుల్లో ఆత్మ రక్షణార్థం చైనాదళం తిరిగి ఎదురు కాల్పులు జరపక తప్పిందికాదు" అని ఆ ప్రకటనలో అన్నారు. ఆకస్మాత్తుగా రెండుగంటలపాటు జరిగిన సాయుధ ఘర్షణలో ఇరుపక్షాలూ నష్టపోయాయి; 7 గురు భారతీయ సైనికులు చనిపోయారు; పిల్మంట భారత సైనికదళం ఆఫ్ఘానిస్థానంనుంచి ఉపసంహరించుకుంటున్నది. అక్కడ చైనా సరిహద్దు సైనికులకు తొమ్మిది భారత సైనికుల శవాలు దొరికాయి.

ఈ సంఘటన తెలియకపడంతోటే యీ సరిహద్దు ఉల్లంఘనలు, సరిహద్దు దళాలపై ఆక్రమణచర్యలు తిరిగి జరగకుండే విధంగా భారతప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలనీ కోరుతూ చైనాలోని భారతరాయబారికి చైనా విదేశాంగశాఖ ఒక తీవ్రమైన పత్రాన్ని అందించింది.

దాని అక్టోబరు 23 వ తేదీన భారత విదేశాంగశాఖ "భారతదేశంలోని చైనారాయబార కార్యాలయానికి ఒక పత్రాన్ని యిచ్చింది. చైనా ఈ సంఘటనకు సంబంధించిన బాధ్యతనికి పక్షపాతమం చెబుతూ ఒక ప్రకటన జారీ చేసింది" అని యీ చైనా ప్రకటనలో తేలిపారు.

చైనా నిర్వహించిన 10 మంది భారత సైనికులను విడుదలచేయడానికి చైనా సిద్ధమేనని భారత ప్రభుత్వానికి తెలిపిన పత్రంలో చైనా విదేశాంగశాఖ తెలియజేసిందని యీ ప్రకటనలో చెప్పారు.

ఈ ఎడక సంఘర్షణలో నిహతులైనవారికి నష్టపరిహారం కోరేహక్కు కూడా తమకున్నదని భారతప్రభుత్వం చెప్పడాన్ని చైనా విదేశాంగశాఖ ప్రకటన నిరాకరించింది.

"ఈ నష్టపరిహారసమస్యను లేవనెత్తవలసి వచ్చినట్లే అలాంటి కోర్కెను వెలిబుచ్చేహక్కు చైనా ప్రజానికే వుంటుంది కాని భారతప్రజానికాదు."

చైనా ప్రభుత్వం అక్టోబరు 24 వ తేదీన (శనివారం) భారతప్రభుత్వానికి అందజేసిన పత్రంలో భారతప్రభుత్వం చేసిన నిరాధారమైన నేరారోపణలను నిరాకరించడం జరిగిందనీ, అక్టోబరు 28 వ తేదీన భారత ప్రభుత్వం ఇచ్చిన నిరసనపత్రాన్ని నిర్ద్వంద్వంగా నిరాకరించిందనీ, అక్టోబరు 22 వ తేదీన భారత ప్రభుత్వానికి కిచ్చిన తీవ్ర నిరసనను పునరుద్ఘాటించడం జరిగిందనీ యీ చైనా ప్రకటనలో తెలియజేశారు.

ఈ సంఘటన జరిగిన ప్రాంతం చైనా భూభాగంలోనే వున్నదన్న విషయం నిర్వివాదాంశమనీ, భారతదేశ నిరసనకు ప్రాతిపదికగా ఉపయోగించిన భారతీయ మ్యాపులు ఎంతమాత్రమూ, అధికారం కాని పుణ్యాలనీ ఈ ప్రకటనలో చెప్పారు.

చారిత్రక సాంప్రదాయాలనుసరించి, చైనా సరిహద్దు స్థితి పశ్చిమ్యా ప్రాంతం అభివృద్ధిగా భూభాగంలోనే వున్నదని చైనాదేశంలో ప్రచురించబడిన మ్యాపులు తప్పనిదికావన్నారు.

చైనాకు, ఆదేశపు ఆధ్యక్షుడన్న సరిహద్దును భారతదేశం కాదని ఉల్లంఘించినవారు భారతీయ మ్యాపుల్లో ఎడక్ చెప్పబడిట్టు చూపిస్తున్న పెద్ద పెద్ద భూఖండాలు ఏకాదూ భారతీయ చారిత్రాధికారం క్రింద లేదన్న శాస్త్రం తాత్పర్యమాత్రం.

"టిబెట్టును, నిరాయుధీకరణను విమర్శించేవారిని ఎడక్ ప్రాంతంలో చైనా సరిహద్దు గస్తీదళాలను నిలిపివేయడం, అనాటినుండీ అని కొందరు విధులను నిర్వర్తిస్తుండడ," జరుగుతున్నదని యీ ప్రకటనలో అన్నారు.

ఆగస్టు 25 వ తేదీన జరిగిన ఒక సంఘటనను ప్రస్తావించి "యీరెండు సాయుధ సంఘర్షణల్లోనూ ఇరుపక్షాలూ నష్టపడడం అత్యంత దురదృష్టకరం," అన్నారు.

"అయినప్పటికీ యీ విషయంలో ఏదితప్పో, ఏఒప్పో తెలియజేశాడం, యీ రెండు ఘటనలకు సంబంధించిన బాధ్యతను దాచిపెట్టకుండా విస్పష్టపరచడం అవసరం. అంతే కాదు. జాతీయ దురభిమానాలను రెచ్చగొట్టడం, పుకార్లు సంధించడం, అట్టి పుణ్య విషయాన్ని చురకత్తిగా వాడడం కూడదు.

ఈ రెండు సంఘటనల్లోనూ చైనా పక్షానికి తక్కువ నష్టం జరిగినప్పటికీ నిరసనను తాను కాదు కనుక స్థితిలోవున్నదన్న విషయం గుర్తుపెట్టుకోవాలి."

ఈ పరిహార్దు తగ్గస్థల మొత్తంగా సహేతుకమైనదనీ, స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవడానికే చైనా ఎల్లప్పుడూ కోరుతున్నదనీ, ఇది జరిగేటప్పుడు, ఒక కార్యాచరణ చర్యగా, ఇరుపక్షాలూ ఎవరి ఆధీనంలో వున్న ప్రాంతాన్ని వారి ఆధీనంలోనే వుండనిచ్చి, దానిని ఏకపక్ష చర్యల ద్వారా మార్చడానికి ప్రయత్నించనీ, సాయుధబలంతో ఆ మార్పు జరగడానికి అవకాశం పూర్తిగా లేకుండా చేయవలసిందనీ చైనా విదేశాంగశాఖ ప్రకటనలో చెప్పారు.

ఈ యథార్థ స్థితిని కొనసాగించాలని అంగీకరిస్తూనే భారత దేశం దానిని అనేకసార్లు ఉల్లంఘించిందనీ, చైనాకు సంబంధించినంతవరకు అనేక ప్రాంతాలపై దాడి జరిపి, ఆక్రమించుకున్నదనీ, ఎన్నిసార్లు ఆ ప్రాంతాలనుంచి ఉపసంహరించుకోవాలని చైనా కోరినప్పటికీ భారతదేశం వెడచెవిని పెట్టిందనీ ఆ ప్రకటనలో తెలియజేశారు.

"అందుచేత భారతదేశం మరోసారి యీ సంఘర్షణను రెచ్చగొట్టినందుకు చైనా తన గాఢమైన విచారాన్ని తెలియజేస్తుంది. ఏగయినప్పటికీ యీ చైనా - భారత సరిహద్దు సమస్యను శాంతియుతంగానే పరిష్కరించుకోవాలన్న చైనా ప్రభుత్వపు నిశ్చయం మారబోదు" అని ఆ ప్రకటనలో తెలిపారు.

గత నెలలో జరిగిన సంఘర్షణలో మృతులైన 9 మంది భారత సైనికుల పార్థివ దేహాలను తగు విధంగానే ఘనక్రియలు జరిగాయనీ, ఏ సందర్భంలోనూ ఆ దేహాలను తిరిగి భారత దేశానికి అప్పగించడానికి చైనా సిద్ధమేనని ఆ ప్రకటనలో తెలియజేశారు.

సత్యమైన, సహేతుకమైన సరిహద్దు సమస్యా పరిష్కారాన్ని సాధించడానికి అనువుగా ఈ రెండు దేశాల మధ్య మైత్రిని భారతదేశం కూడగట్టగలిగితే మన్నదనీ, ఇకముందు ఎలాంటి కవ్వింపులు, అతిక్రమణలు జరగనీకుండా తగు చర్యలు తీసుకుంటుందనీ, చైనా - భారత సంబంధాలకు హానికలిగించే మాటలుగాని, చేతలుగాని ఉపయోగించడం మానుకుంటుందనీ యీ ప్రకటన ద్వారా చైనా ప్రభుత్వపు విదేశాంగశాఖ తన గాఢమైన ఆశను వెలిబుచ్చింది.

ఇండోర్‌లో 4 దినపత్రికలు మూసివేత

ప్రెస్ కార్మికుల సమ్మె ఫలితంగా

ఇండోర్, అక్టోబరు 26

57 ముద్రణాలయాలలో పని చేసే 850 మంది ప్రెస్ కార్మికులు సమ్మె ఫలితంగా ఇండోర్‌నుంచి వెలువడే 4 హిందీ దైనిక పత్రికలు రేపు ప్రకటించబడవు, "ఎయిడ్ ఇండియా" అనే వృత్తిక శాలర్నీయం లేకుండా పత్రికను నడిపేసింది.

క్రిందటి జూలై నెలలో ముద్రణాలయాధికారులతో ప్రెస్ కార్మికులు కుదుర్చుకొన్న ఒడంబడికను, అమలు జరపవలసిందిగా కోరుతూ ఈ సమ్మె చేయబడింది. ఈ ఒడంబడిక ప్రకారం, సంవత్సరానికి 15 రోజుల జీతంతో సెలవు, ప్రతి కార్మికునకు తాత్కాలికంగా అయినా రూ. [illegible] అదనపు జీతం యియ్యవలెనని, పార్టు టైమ్ ఎస్టాబ్లిష్‌మెంటు జస్టిఫికేషన్ ప్రతి కార్మికునకు 6½ శాతమే ప్రావిడెంటు ఫండు ఈ యాలన్నవి ప్రధానాంశాలు అని కార్మికుల ఘనం చెప్పింది. ఈ ఒడంబడికకు కార్మికులు కట్టుబడియుండాలని అనటం జరగలేదు.

ప్రెస్ కార్మికుల సంఘం, సమ్మె నోటీసు యియ్యలేదని, ప్రెస్ అధిపతులు అంటున్నారు.

ఈ సమ్మె ఈ ఒక్కరోజే జరుగుతుందో, లేక రేపుకూడా సాగుతుందో తెలియదు.

500 కార్మికులు నేడు "ఎయిడ్ ఇండియా" ప్రతికి కార్యాలయం ముందర ప్రదర్శన జరిపారు.

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడే ఢిల్లీ చేరుకున్నారు

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ద్వితీయ శాస్త్రోత్సవ మహాసభలు ఈ నెల 20, 21, 22 తేదీలలో విజయవాడలో జరుగుతాయి.

సేవాదళం కేంద్ర ఎకాడమీ

ఢిల్లీలో స్థాపనకు నిర్ణయం

బెంగుళూరు, అక్టోబరు 26

సేవాదళ వాలంటీర్లకు శిక్షణ ఇచ్చేందుకు ఢిల్లీలో ఒక కేంద్ర ఎకాడమీ స్థాపించబడుతుందని కాంగ్రెసు సేవాదళం అఖిల భారత అధ్యక్షుడు శ్రీ యస్. వి. ఈశ్వరాదార్ నేడు బెంగుళూరులో చెప్పారు.

మైసూరు రాష్ట్రంలో 'సేవాదళం' ఏర్పాటుచేసే కార్యక్రమంలో సాధింపబడిన అభివృద్ధిని పరిశీలించేందుకు శ్రీ ఈశ్వరాదార్ ఇక్కడకు వచ్చారు. ఆయన సేవాదళం కేంద్ర ఎకాడమీని గురించి ఈ విధంగా చెప్పారు:

కేంద్ర అకాడమీ స్థాపనకు రక్షణ పథకాలు ఖర్చుపుతుంది కొన్ని రాష్ట్రాల్లో సేవాదళం కార్యక్రమాలు సంతృప్తికరంగానే సాగుతూంది. కాని ఇంకా సంపూర్ణమైన అభివృద్ధి రాలేదు. మైసూరు రాష్ట్రంలో కొన్ని కారణాలవలన ఈ కార్యక్రమం ఏమంత అభివృద్ధిసాధించలేదు. డాక్టరు యస్. ఎస్. హరిదాస్ కృషివలన మైసూరులో సేవాదళం స్థాపించబడింది.

బెంగుళూరు కొన్ని మైళ్ళదూరంలో క్రొత్తగా ప్రాజెక్టు, ఒకటి నిర్మాణం జరుగుతూ దీనిని నిర్మించేప్పుడు అన్ని రాష్ట్రాలనుండి సేవాదళ శ్రమదానం పిలుపు మేరకు పాల్గొంటారు. ఈ కార్యక్రమం ఈ సంవత్సరంలో నిర్వహింపబడుతుంది.

ఈ శిబిరంలో చేరవలసిందిగా విదేశీయులనుసంస్థలను కూడా ఆహ్వానాలు పంపబడ్డాయి

భారత-చైనా సరిహద్దు వివాదం:

శాంతియుతంగా సరిహద్దు సమస్య పరిష్కారం

సాధ్యమని శ్రీ నంబూద్రిపాద్ ఆశాభావం

అకర్లా, అక్టోబరు 26

భారత-చైనా సరిహద్దుసమస్య శాంతియుత సంప్రదింపులద్వారా పరిష్కారం కాగలదనే తా నాశిస్తున్నానని కేరళ మాజీముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ కొక బహిరంగసభలో మాట్లాడుతూ అన్నారు.

ఇటీవల భారత-చైనా సరిహద్దుల్లో జరిగిన సంఘటనలకు ఆయన విచారం వెలిబుచ్చారు.

ఇతర మౌలికమైన ప్రజల ఉద్దేశాలకు అనుగుణంగా రాదని ప్రధాని నెహ్రూ చేసిన విజ్ఞప్తిని శ్రీ నంబూద్రిపాద్ బలపర్చారు.

శ్రీ నంబూద్రిపాద్ సరిహద్దు సంఘటనలపై స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాష్ట్రం, జనసంఘ పార్టీల ప్రోద్బలితం ఖండించారు. ఈ పార్టీలన్నీ దేశంలో "యుద్ధ మనస్తత్వాన్ని" ప్రేరేపిస్తున్నాయని ఆయన విమర్శించారు.

కేరళలో కాంగ్రెసు - పి. ఎస్. పి, ముస్లిం లీగ్‌తో పొత్తు కుదుర్చుకున్నదుకుకూడా విమర్శించారు.

నూనె, సహజ వాయువుల కమీషన్ సమావేశం

డెహ్రాడూన్, అక్టోబరు 26

ఇటీవలనే భారత ప్రభుత్వం నిర్మించిన కేంద్ర నూనె సహజ వాయువుల కమిషన్ ప్రథమ సమావేశం, జరిపి సమావేశానికి కేంద్ర నూనెశాఖామంత్రి శ్రీ మూలవ్యాఖ్యతత్వం వహించారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో నూనె త్రవ్వకాల పనినిగూర్చి సమావేశం సమీక్షించింది.

కమిషన్‌కు సంక్రమించిన కొత్త అధికారాలక్రింద అమలుజరిపే కార్యక్రమాన్నికూడ సమావేశం నిర్ణయించింది.

దేశంలో నూనె త్రవ్వకాల పరిస్థితిని అభివృద్ధి చెందేందుకు కావలసిన సాధన సంపత్తిని నిపుణులనుండి త్వరగా దిగుమతి చేయవలసికూడా నిర్ణయించింది.

కమిషన్ సభ్యులుగా, ప్రస్తుతం జియాలాజికల్ సర్వే డైరక్టర్‌గా వున్న శ్రీ రాజుచంద్రను నియమించవచ్చునని తెలుస్తోంది.

వ్యవసాయ ప్రదర్శన చైనాకూడా పాల్గొంటుంది

న్యూఢిల్లీ, అక్టోబరు 26

డిసెంబర్ నెలలో యిక్కడ ఏర్పాటుకానున్న ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనలో చైనాకూడా పాల్గొంటుందని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ప్రదర్శన సెక్రటేరియట్ తెలిపింది.

ఆంధ్ర ప్రా. ప్రాథమిక ఉపాధ్యాయ మహాసభ

ఉపాధ్యాయులకు సూచనలు

విజయవాడ, అక్టోబరు 27

ఆంధ్ర ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ మహాసభ నవంబరు 4 నుండి 6 తేదీలకు బొంబాయిలో జరగనున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ద్వారా ఆంధ్రప్రాంత ఉపాధ్యాయులు ఆ సభకు హాజరవుతారు. ప్రతి జిల్లానుండి మునిసిపల్ ప్రాంతాలనుండి యిద్దరు, ఇతర ప్రాంతాలనుండి యిద్దరు చొప్పున ఆ జిల్లా నుండి డెలిగేట్లను పంపవచ్చును. ఇకపుడు కూడా ప్రేక్షకులుగా హాజరుకావచ్చును.

పిల్లలకోసం ఉపాధ్యాయులు, నవంబరు 1 వ తేదీన బయలు దేరవలసి యుంటుంది. రైల్వే కన్సెషన్ అలాగా పూర్తిచేసుకొని వుంచుకోవాలి. గతంలో వెంటనే విజయవాడ ఫెడరేషన్ ఆఫీసుకు తెలియజేసుకొంటే సహాయపడ్డ సందర్భాలు కనపడ్డాయి. ఏ రైల్వే స్టేషనుకూడి బుకింగు జేయబడునో తెలియజేస్తూ ఫెడరేషన్‌కు రు. 5 విరాళం పంపగోరుచున్నాను. రు. 75 లకు పైగా వుంటే వేరుగాని బిల్లు లేదు.

సభా ఖర్చుకు వెళ్ళేటప్పుడు కొన్ని ఆడ్యూటీగా గుర్తించబడుతుందని ప్రభుత్వం అంగీకరించింది. నవంబరు 2 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు పర్మిషనుకు అధికారులకు పంపబడినవి. కనుక వలయును వ్యవధి తక్కువగా వున్నదిగాన వెళ్ళుటకు త్వరపడి గోరుచున్నాను.

ఆంధ్రప్రదేశ్ అంచనాల కమిటీ సమావేశాలు

రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, అక్టోబరు 26

రాష్ట్రప్రభుత్వ అంచనాలు, ఖర్చుల అంచనాల కమిటీ సమావేశాలు డిసెంబరు 7, 8, 9 తేదీలలో పాక్ అధ్యక్షుడు జనరల్ అయూబ్‌ఖాన్ "తన జాతికి చేసిన సేవకు" ప్రతిఫలంగా ఆయనకు "ఫీల్డ్ మార్షల్" బిరుదు నివ్వాలని నిర్ణయించింది.

తన పదవి తిరిగి కోరిన కోర్కెను అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ అంగీకరించారు.

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడే కరాచీ నుండి రావల్పిండికి తన రాజధానిని మార్చారు.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ద్వితీయ శాస్త్రోత్సవ మహాసభలు ఈ నెల 20, 21, 22 తేదీలలో విజయవాడలో జరుగుతాయి.

ఖు. భా. ప్రాథమిక ఉపాధ్యాయ మహాసభ

ఉపాధ్యాయులకు సూచనలు

విజయవాడ, అక్టోబరు 27

ఆంధ్ర ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వెన్నబాటి లక్ష్మయ్యగారు ప్రకటించుచున్నారు.

ఖు. భా. ప్రాథమికోపాధ్యాయ మహాసభ నవంబరు 4 నుండి 6 తేదీలకు బొంబాయిలో జరగనున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ద్వారా ఆంధ్రప్రాంత ఉపాధ్యాయులు ఆ సభకు హాజరవుతారు. ప్రతి జిల్లానుండి మునిసిపల్ ప్రాంతాలనుండి యిద్దరు, ఇతర ప్రాంతాలనుండి యిద్దరు చొప్పున ఆ జిల్లా నుండి డెలిగేట్లను పంపవచ్చును. ఇకపుడు కూడా ప్రేక్షకులుగా హాజరుకావచ్చును.

పిల్లలకోసం ఉపాధ్యాయులు, నవంబరు 1 వ తేదీన బయలు దేరవలసి యుంటుంది. రైల్వే కన్సెషన్ అలాగా పూర్తిచేసుకొని వుంచుకోవాలి. గతంలో వెంటనే విజయవాడ ఫెడరేషన్ ఆఫీసుకు తెలియజేసుకొంటే సహాయపడ్డ సందర్భాలు కనపడ్డాయి. ఏ రైల్వే స్టేషనుకూడి బుకింగు జేయబడునో తెలియజేస్తూ ఫెడరేషన్‌కు రు. 5 విరాళం పంపగోరుచున్నాను. రు. 75 లకు పైగా వుంటే వేరుగాని బిల్లు లేదు.

సభా ఖర్చుకు వెళ్ళేటప్పుడు కొన్ని ఆడ్యూటీగా గుర్తించబడుతుందని ప్రభుత్వం అంగీకరించింది. నవంబరు 2 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు పర్మిషనుకు అధికారులకు పంపబడినవి. కనుక వలయును వ్యవధి తక్కువగా వున్నదిగాన వెళ్ళుటకు త్వరపడి గోరుచున్నాను.

'ఫీల్డ్ మార్షల్' అయూబ్‌ఖాన్

పాక్ అధ్యక్షుడికి కొత్తబిరుదు

కరాచీ, అక్టోబరు 26

పాకిస్తాన్‌లో మిలిటరీ పరిపాలన ప్రథమ వార్షికోత్సవం జరిగిన సందర్భంగా అక్టోబరు 7 వ తేదీన పాకిస్తాన్ గవర్నర్ జనరల్ మేజర్ జనరల్ పాక్ అధ్యక్షుడు జనరల్ అయూబ్‌ఖాన్ "తన జాతికి చేసిన సేవకు" ప్రతిఫలంగా ఆయనకు "ఫీల్డ్ మార్షల్" బిరుదు నివ్వాలని నిర్ణయించింది.

తన పదవి తిరిగి కోరిన కోర్కెను అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ అంగీకరించారు.

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడే కరాచీ నుండి రావల్పిండికి తన రాజధానిని మార్చారు.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ద్వితీయ శాస్త్రోత్సవ మహాసభలు ఈ నెల 20, 21, 22 తేదీలలో విజయవాడలో జరుగుతాయి.

భారతదేశానికి జపాన్ అభినందనలు

విరాసత్ కార్యాలయం, అక్టోబరు 26

విద్యారాజ్య సమితి అధ్యక్షుడు, సాధు సంఘానికి రిగిన ఎన్నికలలో జపానులో పర్చిన పోటీలలో భారతదేశం విజయం సాధించినందుకు భారత దేశాన్ని జపాన్ అభినందించింది.

సంఘంలో సభ్యత్వం కోసం జరిగిన ఎన్నికలలో ఆసియా ఓటి గుర్తించి దీనికాని ఫలితం తేలనందున భారత ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ వి. కె. వైద్యమీనన్ తన దేశం పోటీ నుంచి విరమించుకుంటున్నదని ప్రకటించారు.

పత్రికల్లో వచ్చే సేవారు పూర్తి వేతనానికి అనుభవించాలి

పాట్నా, అక్టోబరు 23

పత్రికలు జరిపే ప్రచారం పూర్తి వేతనానికు, యితర సౌకర్యాలను అనుభవించాలని వీరార్థిక మంత్రి శ్రీ రఘు నేడు పత్రికా ప్రతినిధులకు ఉద్యోగులు సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

ప్రజాస్వామ్యానికి అవసరమైన పాటిలో పత్రికలు ఒకటి అన్నారు.

కేరళ రబ్బరు బోర్డు పునర్వ్యవస్థీకరణ

తిరువనంతపురం, అక్టోబరు 26

మాజీ ముఖ్యమంత్రి ప్రభుత్వం చేసిన ఏర్పాటు చేయబడ్డ కేరళ టాక్సిపోర్టు బోర్డు పునర్నిర్మించబడింది.

ఈ సంఘానికి కేరళ లోపలి రవాణా మంత్రిగారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు అధ్యక్షులుగా వుంటారు.

భారత ప్రభుత్వం నిర్ణయాలకు గట్టి సంబంధాలు పట్టాయని సుధర జిల్లా ప్రజా సోషలిస్టు పార్టీ కమిటీ ఒక తీర్మానంలో పేర్కొంది.

మైసూరు ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న కార్మిక చట్టాన్నిగూర్చి రాష్ట్ర కోటి యజమానులు భయపడనవసరం లేదని సూర్య పత్రిక హామీనిచ్చారు.

శ్రీ ఎస్. పి. జైన్‌కు జరిమానా తగ్గింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 26

ప్రముఖ ఆంగ్ల దినపత్రిక "టైమ్స్ ఆఫ్ ఇండియా" మేనేజరు, ప్రముఖ పారిశ్రామికవేత్త అయిన శ్రీ ఎస్. పి. జైన్ విదేశీమారక చట్టాన్ని ఉల్లంఘించినందుకు ఆయనకు విధించిన మారకద్రవ్య అప్పీలేట్ బోర్డు తీర్పును మార్చివేసింది. అయితే విదేశీమారక ద్రవ్య డైరెక్టర్ శ్రీ జైన్‌కు విధించిన 55 లక్షల రూపాయల జరిమానాను, బోర్డు రు. 5 లక్షలకు తగ్గించారు.

శ్రీ జైన్ పక్షాన బొంబాయిలోని డిసిప్లిన్ అడ్వైజరీ బోర్డు రు. 19 లక్షల మేరకు తమ తీర్పునిచ్చారనీ, ఇందులో రిజర్వ్ బ్యాంకు అనుమతి లేదనీ కూడా తీర్పునిచ్చారనీ తెలిసింది.

అదుపులో శ్రీ జైన్‌కు రు. 5 లక్షల జరిమానా విధించడంలో అర్థం లేదని న్యాయస్థానం తెలియజేసింది.

ఆచంటలో కలరా ఉధృతం

ఆచంట, అక్టోబరు 26

ఇప్పటికి వారం రోజులుగా ఆచంట పశ్చిమగోదావరిజిల్లా ఆచంటలో కలరా ఉధృతంగా వుంది. ఇప్పటికి ఎనిమిదిమంది చనిపోయారు. యింకా 20 మందికి కలరా తగిలి ప్రమాదస్థితిలో ఉన్నారు. 15 వేల జనాభా కలిగిన ఈ గ్రామంలో ఒక్కటే డాక్టర్ మాత్రమే పని చేస్తున్నారు. అందువల్ల గ్రామంలో ఇంజక్షనులు చేయటానికి, కలరా తగిలినవారికి ప్రమాదపడటానికి కనీసపు సౌకర్యాలు లేవు.

కానుకొరి డాక్టర్ పోస్టు ఖాళీగా వుంటే పోస్టు పనిచేసినట్లు తెలుస్తున్నది. కాని ఎక్కడా కనబడలేదు. గ్రామంలో 1, 2, వార్డులలో ఉధృతంగా వ్యాపించి 5 మంది కార్మికులు కొన్నిరోజుల క్రితం చనిపోయారు. కనుక జిల్లా కలెక్టర్ హెల్త్ డిపార్టుమెంటు వారు వెంటనే అక్కడకు పంపి కలరాను అరికట్టవలసిందిగా ప్రజలు కోరుతున్నారు. (వి వి)

జరాసంధ పర్వతానికి నిర్మాణ ప్రదేశం

తెనాలి, అక్టోబరు 26

సోవియట్ పరిశోధకులు ఇక్కడ పర్వతం నిర్మాణ ప్రదేశాలు, జరాసంధ పర్వతం ప్రదేశాన్ని పరిశీలించి, ప్రభుత్వానికి నివేదిక పంపుతారని తెలియజేసింది. (వి వి)

ఎపెక